# ఆదివాసులపై  బాలగోపాల్ రచనల పరిచయ సభ




ఆదివాసుల ప్రియమిత్రులు, మానవ హక్కుల ఉద్యమకారుడు బాలగోపాల్ గారు ఆదివాసుల గురించి రాసిన అన్ని వ్యాసాలను కలిపి మూడు సంపుటాలుగా తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతోంది. అందులో రెండు సంపుటాలు అచ్చయ్యాయి. 'ఆదివాసులు-వైద్యం సంస్కృతి అణచివేత' అనే పేరుతో పర్‌స్పెక్టివ్స్ సంస్థ, 'ఆదివాసులు-ఛత్తీస్‌గడ్, కంధమాల్‌పై వ్యాసాలు, నివేదికలు' అనే పేరుతో మానవ హక్కుల వేదిక వీటిని ప్రచురించాయి.

1983 నుండి 2009 వరకు రాసిన ఈ వ్యాసాల్లో బాలగోపాల్ గారు ఆదివాసుల చరిత్ర, సంస్కృతి, సామాజిక జీవితాలపై క్రమంగా తన ఎరుకలోకి వచ్చిన విషయాలను సరళమైన భాషలో వివరించే ప్రయత్నం చేశారు. 'గిరిజనుల ఆలోచనలలో వాళ్ల విశ్వాసాలు ఎంత బలంగా అల్లుకుపోయి ఉంటాయంటే వాళ్ల శ్రమను, కళాకాంక్షను, సృజనాత్మకతను, విశ్వాసాలను వేరుచేయడం సాధ్యం కాదు. ఈ విశ్వాసాలను తొలగించి వాళ్ల సమిష్టి జీవనాన్ని, కళాత్మక జీవితాన్ని మాత్రమే కాపాడాలనుకోవడం... గులాబి పువ్వు నుండి గులాబిరంగు తొలగించటంలాంటి ప్రయత్నం' అవుతుందని అంటూనే 'గిరిజనుల జీవితాన్ని romanticize చేయకూడదని' బుద్ధిజీవులను ఈ వ్యాసాల్లో హెచ్చరిస్తారు. జోడేఘాట్ కాల్పుల నుండి ఇంద్రవెల్లి కాల్పుల వరకు ఆదిలాబాద్ గోండుల పోరాటాలను సమీక్షిస్తారు.




1987లో వందలాది కోందుల ఇళ్లను విశాఖపట్నం ఏజెన్సీలో పోలీసులు తగలబెట్టడం, తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకోవడానికి విశాఖపట్నంలో విచారణ కమిషన్ ముందు హాజరైన ఆదివాసులను పోలీసులు ఏవిధంగా వేధించారో, పట్టుదలతో కోందులు ఎలా నిలదొక్కుకున్నారో బాలగోపాల్‌గారు మనకి తెలియజేస్తారు.

అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడటానికి అటవీ శాఖ అధికార్లకు ఆయుధాలు కట్టబెడుతూ 1991లో ప్రభుత్వం

ముందు అడవి మీది కాదన్నారు. అటవీ సంపద ముట్టుకోవద్దన్నారు. అడవిలోకి అడుగుపెడితే ఫారెస్టు అధికార్ల దెబ్బలు కాయాలన్నారు. ఏదోఒక వంకతో గూడాలు తగలబెట్టారు. తర్వాత, కాదు కాదు మీకు అటవీ హక్కులున్నాయి, గ్రామ సభలు పెట్టి పట్టాలు పొందండన్నారు. భూమి మీదంటూనే మళ్లీ ప్రాజెక్టులు కడతామని లాక్కుంటున్నారు. పెద్దపెద్ద ఆనకట్టలు కట్టి భూములు ముంచుతున్నారు. మైనింగ్ పేరుతో తవ్విపోస్తున్నారు. ధాన్యం పండే భూమిలో గుట్టలు పండిస్తున్నారు. పోనీ చదివి బాగుపడదామంటే బడులను, హాస్టళ్లను మూసేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేం ప్రైవేటు సంస్థలను అడుక్కోండని నెడుతున్నారు. ప్రైవేటు రంగానికి రిజర్వేషన్ల విధానం లేదంటే మీ కర్మంటున్నారు. చిన్న చిన్న వ్యాధులకు చనిపోతున్నా 'విషజ్వరాలకు' బలయ్యారని నమ్మమంటున్నారు. పైగా చావులకు కారణం మీ వెనకబాటుతనమేనని నిందిస్తున్నారు. ఈ బాధలు ఓర్వలేక దేవుడికి మొక్కుకుందామంటే మీ దేవుడు కూడా మావాడంటున్నారు. మా దేవుడినే నమ్మాలంటున్నారు. వేరే దేవుళ్లను నమ్మే వారిని నరికి చంపండంటున్నారు. చివరకు హంతకులను చేస్తున్నారు... ఇదీ ఇవాళ ఆదివాసీ సమాజం పరిస్థితి.

జారీ చేసిన జి.వో. 182ని అనుసరించి కర్నూల్ అడవుల్లో ఇద్దరు వడ్డెరలను కాల్చి చంపిన వైనాన్నీ, బందిపోటు దొంగలైతే మాత్రం జీవించే హక్కుండదా అని నెల్లూరులో యానాదులను కాల్చి చంపిన సంఘటనలనూ, 2003లో ఆదిలాబాద్ జిల్లాలో సంభవించిన కరువు, కరువు పనులు, కరువు దాడులను గురించీ వివరిస్తారు. వాకపల్లి సంఘటన, కోర్టుల పనితీరుపై పాడేరులో బాలగోపాల్ గారి ప్రసంగం సహా సవివరమైన వ్యాసాలున్నాయి ఇందులో. ఈ సంపుటాల్లోని 'జ్వరం, ఆదిలాబాద్‌కా వైద్యశాఖకా?' 'అతిసారం, మలేరియా, విషజ్వరాలు ఆదివాసులకే ఎందుకొస్తాయో?' అనే వ్యాసాలు ఆదివాసులకు అందని వైద్యం గురించీ వారి చావులకు గల అసలు కారణాలను గురించీ వివరిస్తాయి. చివరిగా ఈ వ్యాసాల్లో ఆదివాసీ సమాజాన్ని విచ్ఛిన్నం చేసే హిందుత్వ అజెండాను తిరస్కరించాలనే హెచ్చరిక ఉంటుంది.

'ఆదివాసులు-ఛత్తీస్‌గఢ్, కంధమాల్‌లపై వ్యాసాలు, నివేదికలు' అనే ప్రచురణలో సల్వాజుడుం సృష్టి దాని పర్యవసానాలపై నివేదికలు ఆ కాలంలో ఆదివాసీ జీవితాల్లోని కల్లోలాన్ని అద్దం పడతాయి. హిందుత్వ శక్తుల వల్ల ఆదివాసులు ఎంత నష్టపోగలరో కంధమాల్ సంఘటనలపై నివేదికలు, వ్యాసాలు స్పష్టం చేస్తాయి.

ఇప్పటివరకు ఆదివాసుల అనుభవంలోకి వచ్చిన, భవిష్యత్తులో రాబోయే సమస్యల గురించి బాలగోపాల్‌గారు ఈ రచనల ద్వారా మనతో పంచుకున్న అభిప్రాయాలను చర్చించడానికి సభను నిర్వహిస్తున్నాం. సభకు అందరికీ ఆహ్వానం పలుకుతున్నాం.

మానవ హక్కుల వేదిక
**Human Rights Forum (HRF)**